
కథ

# ఆకలి రోగం

వడ్డెబోయిన శ్రీనివాస్



నారు బోసినోడాదుకోకపాయె. నీరు బోసినోడాదుకోకపాయె. ఆకలికి ముసల్దాని పేగులన్ని గాలిపాయె.

కాళ్ల కట్టనుల్క మంచం మీద బన్న ముసల్ది మూలుగుతాంటె గుడిసెల్నుంచి ఈవలికొచ్చిండు మంకయ్య. ఆకలి రోగాలతోటి మంచంబట్టిన సాయి మల్లవ్వకన్న దొడ్లున్న గంగావును జూత్తెనె, కడుపు కలైతాంది.

బతుకుదెరువు కోసం... పెండ్లాం పిల్లల్తోటి సూరత్‌బోయి సాంచల పన్జేత్తున్న ఉన్నొక్క కొడుకు అయ్యవ్వల్ని యాదిమర్సి... మంచి సెబ్బర కనుక్కోకపోయినా మన్సు బాదనిపియ్యలే. కూర్వాట్లబడ్కుంట... డొక్కడ్సుకపోతాంటె... లేవలేక భూమ్మీద గూకున్న మూగతల్లి గోవుజ్జూత్తాంటె మంకయ్య గుండె కలుక్కుమన్నది.

అడ్డదొడ్డంగ అడుగులు బడ్తాంటె, దొడ్లెకొచ్చి... వొంగి కాయగాసి కాయగాసి నల్లబడ్డ గంగావు మెడకాయను చెయ్యితోటి రాసిండు. పల్సబడి... గాలికూగుతున్న గంగడోలును మెల్లంగ నిమిరిండు. కాళ్లమీద గూకోని, కడుల్నుంచి సొదదన్నుకొత్తాంటె... గదువ వణుకుతాంటె... ఎండిన కండ్లు మూతలు బడంగ... రొండు చెతుల్ల బట్టుకొని, గంగావు మెడకాయను గుండెకమురుకున్నడు. గంగావు, మంకయ్యకెళ్లి ఆకలిగ జూస్కుంట... బల్మీటికి నిలబడ్డది.

మంకయ్యలేసి, దొడ్డిసూర్ల జెక్కిన పాతబడ్డ గోగునార తలుగుదీసి, గోవు మెడలగట్టి, కొసచేతుల్ల బట్టుకొని, దొడ్డి బైటికొత్తాంటె గంగావుగూడ మంకయ్యెనుక ఒంట్లె బలాన్నంత కాళ్లకు దెచ్చుకొని, అడుగుల అడుగేసుకుంట నడుత్తాంది ఇశ్వాసంగ.

తల్కాయకు చినిగిన తువ్వాల గట్టుకొని.. మోకాళ్లమీదికని బాగా మాసిన సింపుల దోతి గట్టుకొని.. వొయిస్సు మీద బడ్డందుకో... కష్టానికి కండలు కరిగినందుకో ... వొంటి మీది ముడ్త లూగుతాంటె... ఊళ్లె బొడ్రాయికాడికి

బాట బట్టిండు మంకయ్యా... బాట పొంటి నడ్తాండన్న మాటేగాని మంకయ్య మన్సు ఏందేందో ఆలోచన్ల గొట్టకపోతాంది.

ఏండ్లకింది ముచ్చట. ఈ పట్టినేలిండు పతాపరెడ్డిదొర. ఆయ్న కడుపు సల్లగుండ మమ్ముల కరిగిచ్చుక తిన్నడు. ఆయన కొడుకులు బిడ్డలంత ఏందో సదువులు జదివి పరాయిదేసం బోయింద్రు. దొర్సాని జానకమ్మ, పతాపరొడ్డిదొర ఇద్దరే పెండ్లాం మొగలు గడిలున్నరు.

అదువారకొచ్చిన ఏంగాలెగాని, ఉన్నట్టుండి అదాటున ఓరోజు పట్ట పగటిపూట కడుపుల కుడిపక్క బగ్గ నొప్పొచ్చింది. కచ్చు రంగట్టుకొని ఓరంగంటికి దీస్క పోతాంటెనె తొవ్వల్నే దొర్సాని పాణం బోయింది. ఊరోళ్ల ఉసురుగొట్టిందన్నరు పజలంత, పతాపరొడ్డిదొర జులుం మతికొచ్చి.

అవ్వబోయిన సంగతిదెల్సి దేసమొచ్చిన దొరకొడుకులు బిడ్డలంత ఒక్కడు గిక్కడెందుకనుకొని దొరనొప్పిచ్చి సేల్కలు... పొలాలు... తోటలు... గడినిగిన అమ్మకం బెట్టింద్రు. అన్ని అమ్ముడు బోయినైగని, పెద్దబోడుకాడి రొండెకరాల పోరంబోకు భూమి ఎవ్వడు గూడ కొంటానికి ముందుకు రాలె. అగ్వ సగ్వకిత్తన్నన్న అర్గీజొద్దన్నరు.

భూమంత పెద్ద పెద్ద రాళ్లు... సర్కారు తుమ్మలు... రేగ్గంప తుప్పలు... జిట్టీత పొదలు... పల్లేర్లు... నాగజెముళ్లు... బహ్మజెముళ్లు... మోదుగులు... సూత్తెనె దడ్సుకుంటట్టుంటదా భూమి. దాన్ని కొంటానికన్న బాగుజేత్తానికే బొచ్చెడు పైసలైతై. అస్మంటి భూమది.

ఓ పొద్దటింతల సాటింపేయించి ఊరోళ్లందరిని గడిలకు బిల్చిండు దొర... ఎల్లిపోయే ముందట. ఇయ్యాల ఎవ్వల గాచారమెట్లున్నదో.. ఏ ఉప్పెనొత్తదో ఊరోళ్లు బిక్కు బిక్కుమంటాంటె. దానకర్ణుడనిపించుకోవాలనుకున్న దొర, మందిల్నించి మంకయ్యను బిల్చి. "అరే మంకా! నీ తాత ముత్తాతలు నా ఉప్పుదిని బత్కింద్రు. నీ ఒంట్లె ఉన్నది గూడా నా ఉప్పే!"

మంకయ్య గంగిరెద్దోల్గె తలూపిండుగని పల్లెత్తు మాటనలే.

"ఇయ్యాల నా కొడ్కుల్తోటి బిడ్డల్తోటి... అన్నీ అమ్ముకొని దేశమెల్లిపోతాన. గందుకని బిడ్డా! పెద్దబోడుకాడి రెండెకరాలు నీ పేర్న రాసిన... ఇగో.. గీ కాయిదం దీస్కొని... పండిచ్చుకదిను" ఎక్కడల్లేని ప్రేమ ఎగదన్నుకొత్తాంటె...



తాతముత్తాతల నుండి మంకయ్య దనుక కరిగిన కండలు... కాల్వలు బారిన కష్టం... బత్కంత పెంటకుప్పైనతనం మర్సిపోయి తేనె దాగిన నోటితోటన్నడు దొర. గమాటలినంగనె మంకయ్య సంబరంగ దొరకాళ్ల మీద బడ్డడు.

నిన్నటిదనుక రాకాసి రూపంలన్న పతాపరొడ్డి దొర మాటలిన్నోల్లంత ఏం దొరంటే ఏందొర పతాపరెడ్డిదొర. పులిలెక్కిర్సుకపడ్డ కడుపులిసంలేనోడన్నరు.

"అయ్యా! ధర్మంల ధర్మం... నేను మీకు జేసిన్నో జెయ్యలేదోగదేవుని కెర్క... నాతోలొల్సి మీకు చెప్పులు... చెప్పులు గుట్టిత్తగని... కొట్టంలున్న గొడ్లనుంచి అయింత ఓ జత ఇయ్యింద్రి బాంచెన్! మీపేరు జెప క్బత్త,"

దొరకాళ్లు బట్టుకొని వొదలని మంకయ్యను జూసి

"అరేయ్... నీకు బుద్దుందార! బతుకంత ఎట్టిజేసిండని ఇంత జమీనిత్తె... గొడ్లనియ్యమని డిమాండ్ జేత్తానవేందిరో... ఇడువ్... కాల్లిడువ్..." దొర పెద్దబిడ్డ సునితమ్మ తన సొమ్మంత బొయ్యినట్టుగ మండిపడ్డది మంకయ్య మీద, వచ్చిన ఊరోళ్లంత తనకాళ్లే... జూత్తాంటె.

ఆఖరికి పతాపరెడ్డిదొరే... రవుతం పీల్చుక తాగిన సోయొచ్చిందో ఏమొ... కొడుకులు బిడ్డలు వొద్దంటాంటెగూడ "అన్ని మానుకోట దొరకమ్మిన గదుర" అన్కుంటనే... పుట్టెడు దిట్టుకుంట ఓ పొట్టతోటున్న

## ఐశ్వర్య ఐడియా!

'క్యోం, హోగయా నా?' చిత్రం షూటింగులప్పుడు ఐశ్వర్యారాయ్ ఉన్నట్టుండి అసిస్టెంట్ డైరెక్టర్ పేరు ప్రకటించిందట. ఎందుకూ అంటే, అతని పుట్టినరోజు కనుక పార్టీ ఇస్తున్నానందట. యూనిట్ జనం ఎంతమందుంటే అంత మందీ ఆ పార్టీకి హాజరై తీరాలనీ అందట. కుర్చీలూ, బల్లలూ, పక్కకు నెట్టేసి సముద్రతీరంలో హాయిగా కేక్ కట్ చేశాట్ట ఆశ్చర్యంతో నిశ్చేష్టుడైన ఆ ఉపదర్శకుడు! ఐశ్, ఇలాంటివి ఇప్పుడెందుకు చేస్తున్నట్టో?

బట్టావు నిచ్చిండు.

దొరకు జేజేలు బలికి ఊరోళ్లు పనులకు గదిలిండ్రు. ఆళ్లెన్కనే దొర కాళ్లమీద ఏళ్ల మీదబడి... పేరు పేరున పొర్లి దండాలు బెట్టి... చేతుల పరపరలాడుతున్న కాగితం అటీటు తిప్పుకుంట... బట్టావును గొట్టుకొని ఇంటికొచ్చిండు.

ఇంటికిదెచ్చుకున్న నెల్లాల్లకు బట్టావు ఈనింది. అగోగాపిల్లే... ఏండ్లకేండ్లు మంకయ్య మాటకు పట్టాయిసోకం జేసిజేసి... గడ్డిలేక ... గరకలేక... బొక్కలెల్లి సావు మొకం బడ్డ గీ గంగావు.

కూటికి కూలినాలి జేస్కుంటనే... పెద్దబోడుకాడి పోరంబోకు భూమిలున్న రాళ్లను పెకిలిత్తానికి... పలగొట్టి తీత్తానికి.. తుప్పలు... తుమ్మలు... పొదలు... మోదుగులు నర్కేతందుకు... పెండ్లాం మొగలు... పదారేండ్ల పొరడు కట్టపడంగ గూడ యాడాదినర్ధం దాటింది.

ఇంతల కాలానికి ఎదిగొచ్చిన గంగావు... దాంతల్లి బట్టావును కలిపికట్టి పోరంబోకును సాగుబాటుకు దెచ్చిండు మంకయ్య. ఇగ నాగలి గడితే బట్టావు ఎన్కడుగేసినా గంగావు హుషారుగా గుంజుకపోయేడిది.

అంతో ఇంతో తిండిగింజలెల్లుతానై. కాలం గడుత్తానె వున్నది. గంగావు మంకయ్య మన్సును జదివినట్టుగానే కర్రెకోడెను, ఎర్రకోడెను గన్నది. గయ్యిమూడేండ్ల కిందట పెద్దబోడుకాడ పోశిగాని సెల్కల బడ్డై. పెసరుగాయ పిత్తదిన్నై. బట్టావు, ఎర్రకోడె, కర్రెకోడె కడుపుబ్బి మైసమ్మ చెరువుకాడబడి సచ్చినై.

మొసమర్లక... ఊడ్సుకుంటీడ్సుకుంట... కండ్లపొంటి ధారగార్తాంటె... తొవ్వ పొంటొస్తున్న గంగావున్జూసి... మంకయ్య పెండ్లం సాయి మల్లవ్వ కాళ్లెల్లబడి... నాటు వైదుగుని దీస్కొచ్చి గంగావును బతికిచ్చుకున్నది.

పెద్దబోడుకాడి భూమిని బాగుజేసినప్పటికాంచి, ఇయ్యాటి దనుక గంగావు కొడుకులెక్క కండ్లముంగటున్నది.

పెసరుగాయదిని పసులు సచ్చినేడాది గంగావుతోటె ఎవుసం జేత్తాంటె ... ఏమనుకున్నడో ఏమొ మంకయ్య భూమి కిందున్న నర్సయ్య, తోడు ఓ ముసలి



## ఎక్స్‌పోజింగ్‌కు అభ్యంతరం లేదట!

ఐదడుగుల ఐదంగుళాలున్న అమృతాఅరోరా ముంబయిలో పుట్టింది. 'ఛయ్యా ఛయ్యా' పాటతో పేరు పొందిన మలైకాఅరోరా చెల్లెలు అమృత. 'కిత్‌నే దూర్ కిత్‌నే పాస్' అమృత తొలి చిత్రం. సెలవుల్లో గడిపేందుకు గోవా, పారిస్ అమృత కిష్టం. అమృత ముద్దు పేరు 'అమ్ము.' అమ్ముకు నచ్చిన దర్శకుడు సుభాష్ ఘై. నటులు అమితాబ్, శారూఖ్, ఆమీర్. జీన్స్, టాప్ వేసుకోవటం అమృతకు నచ్చుతుంది. "ఎక్స్‌పోజింగ్‌కు నాకేమీ అభ్యంతరం లేదు. బాల్యం నుంచే సినిమాల్లో చేయాలని కలలు కనేదాన్ని. ఇప్పుడా కలలను సాకారం చేసుకున్నాను. ఒక ఇమేజ్‌లో వుండకుండా అన్ని రకాల పాత్రలూ చేయాలనేది నా లక్ష్యం" అంటున్న అమ్ముకు సముద్రతీరం ఎంతో ఇష్టమైన చోటు.

గొడ్డునిచ్చిండు. గంగావుకు తోడు దాన్ని పేరుగ్గట్టినట్లేగాని గుంజుడైతెలేదు. ఎంతైతే అట్లాయని గవాటితోటె బాయి బట్టిండు. గవాటి తోటె నాగలిగట్టిండు. గవాటితోటె మోట గొట్టిండు.

గయేడే బంగారమసొంటి కాలమైంది. గప్పుడు బాయిల జల మంచిగనె బడ్డది. ఏం బుట్టిందో ఏందో గయేడు కాలమే! మల్ల సినుకు బడ్తె ఒట్టు.

వర్సగ మూడేండ్లు దాటె. ఆనల్లేవు. ఎండలే ఎండలు... మబ్బుల పడ్డట్టే పడ్డది మాయమైతది. పబ్బులుబట్టి పగిల్న సెల్కలొల్గె ఐతాండ్రుగని మంది, ఆనల్లేవు. గడ్డెమొగాని గర్కపోసనుత కంటిగ్గనపడ్తలేదు. పంటలుబోయి ఊరంత గోరీల గడ్డైంది. చేన్లు సెల్కలన్ని నెర్రెలుబాసి పొయ్యిమీద పెంక బెట్టినట్టుగ భగభగమండుతానై. మన్సులు తాగేతందుకే గింత గంజంబలి దొర్కలేదు. ఇగ గొడ్లకు మేతేడ దొర్కుతది.

ఏ అయ్యొచ్చి ఆదుకోకపాయె. గోమాతని భజనలు జేత్తోళ్లు గూడ గొడ్ల ఆకలి గోస సూడకపాయె.

మన్సులన్న ఏటికి బోయి సెలిమల నీళ్లు దెచ్చుకొని తాగిఒత్తాండ్రు. గొడ్డుకు గడ్డిలేకపాయె.. కుడ్డిలేకున్న కడుపునిండ నీళ్లన్నలేకపాయె... ఆఖరికి చేదెబకీట్ల రోజుకన్ని నీళ్లు చెట్టున కుతి దొరకపాయె.

మంకయ్య పతాపరెడ్డి దొరకెట్ల జేసిండో.. పచ్చటి బతుకెట్ల దొరకు పలారం జేసిండో... అంతకన్న ఎక్కువనె చాకిరిజేసింది గంగావు.

రెక్కలొచ్చిన కొడుకు తన్నెగిరిపోతె, నోరులేని పచ్చి గంగావు కాలమైనంత కాలం మంకయ్య గుడిసెల ఎలుగు నింపింది. కండగరిగిన బొక్కలిరిగిన మంకయ్య చేతుల్లోనే బతుకు బెట్టింది. సినుకుబడ్డరోజుల్ల ఇందుభోజనం లెక్క బతుకును మంకయ్య ఇస్తార్ల బెట్టింది.

గిట్ల బుర్రదిరుగుతాంటె, ఎండుకపోయి..' శిర్కలుబడ్డ చెరువు లెక్కున్న మంకయ్య కండ్లల్ల ఎక్కన్నుంచి ఊట బుట్టిందో ఏమొ... జలజల ... సతికి ముడుతలుబడ్డ చెంపలపొంటి నీళ్లుగారినై. నడ్సుకుంటనే ఒక చేత్తోటి నెత్తిగ్గట్టుకున్న తువ్వాలగుంజి కండ్లు దూడ్సుకుంటాంటె

"ఏందెవూమ! లేట్లైంది. అందరిగొడ్లు లారెక్కిచ్చిన... అర్ధగంటనుంచి నీకోసమే సూత్తాన", పట్నందగ్గరి కోత ఖానకు గొడ్లనేస్కపోయె యాపారి మస్తాన్ గంగావు నడుంమీద చెయ్యేసి ఒత్తుకుంటన్నడు.

మంకయ్య మాట్లాడకుంటనే మస్తాన్‌కు గంగావు తలుగిచ్చిండు. యాపారి ముక్కిర్సుకుంట "కంపినోడు షియ్యబట్టినై దెమ్మని ఒక్కటే గోస బెడ్తాండు. దీన్జూత్తె బొక్కలె కనబడ్తానై. ఎంతియ్యమంటవే" బల్మీటికి తీస్కుంటున్నట్టుగ మాట్లాడిండు. అగ్గువకు గొనాలనే ఆశతోటి గావొచ్చునో ఏమొ.

"ఇగ జూడల్లుడ! నా గాచారం బాగలేకో... దాని గాచారం బాగలేకో... గోవు నమ్ముతానగని, లేకుంటె నా లచ్చిమి దేవతిది. గడ్డిలేక ...

నీళ్లులేక... గంగావు పాణం నాకండ్ల ముంగట్నె పోతాంటే... బిడ్డో... నేం బత్కను."

గంగవ్వ ఈవుకు తల్కాయబెట్టి వలవల ఏడ్సిండు మంకయ్య.

యాపారి మంకయ్యనూకుంచి... మూడొందలు లెక్కజూపి... చేతుల్లబెట్టి... గోవును గొర్ర గొర్ర గుంజుకపొయ్యిండు.

పైసలు బొడ్లెజెక్కి అట్లనే నేలమీద గూలబడి, గోవు అడుగులున్న మట్టిని పిడికెడు దీస్కొని... కళ్లకద్దుకొని... తువ్వాల్ల ముల్లెగట్టుకొని... గుడిసె కేయి నడ్సిండు మంకయ్య.

***

సంకలేస్తె కార్జమవుపడ్తాంది... సాయి మల్లవ్వకు ఎక్కిళ్లు బట్టినై. సూడొచ్చినోళ్లంత అప్పుడో ఇప్పుడో అంటాంద్రు.. మంకయ్య గుడిసెముందు ఆకిట్ల గూకొని భూమ్మీద ఏల్తోని ఏదో గీస్కుంట ఒక్క చిత్తంగున్నడు.

గొడ్డు సాకిరిజేసి ముసిల్ది కూటికి సత్తానందుకు, సూసినోళ్లంత గుడ్లల్ల నీళ్లు గుక్కుకుంటాంద్రు.

మంకయ్య గుడిసె పక్కనున్ గోసెలచప్పుడవుదెయ్యిచ్చి, ఎదురుంగగూకొన్నడు. "ఏందె మంకన్న! రంధిరవున లేకుంట గూకున్నవు. గోవు నమ్మిన పైస బెట్టిన ఫాయిదా లేకపాయె. గవోరనికి నెక్కొండకు బోయి తారన్న గొట్టు ఆకరి సూపన్న జూస్కుంటడు."

ఎ ం క య్య ... సప్పుడుజెయ్యలేదు. అక్కన్నే మంకయ్య ముందట గూకున్న కుమ్మరి హస్తాలు

"గక్కడ పోరడెట్లున్నడో... నాలుగైదునెల్లనుంచి సొంచలు సక్కగ నడ్తలెవ్వట. గక్కడ ఆడెంత పర్శాన్లున్నడో ఏమొ... ఐన తారుగొట్టక తప్పుతాదె."

అనంగనె నల్లనకుంట తెల్లకుంట మంకయ్య గుడిసెలకు బోయిండు. పాత కారటుముక్క దొర్కిచ్చుకొని కొడుక్కు తారుగొడ్తానికి బయిలెల్లిండు. ఆయన్నెక్కింబటి గోనె లచ్చుమయ్య గూడ బోయిండు.

తారుగొట్టి ఎన్క తిర్గెటాలికె మూడు జాములైంది. ఊళ్లె కడుగు బెట్టంగనె గొడ్లయాపారి గల్సిండు.

"ఒట్లొత్తానట్టున్నె. కంపిన్ల గొడ్లు గొయ్యొద్దని అవ్వట్ల పువ్వు పొల్లోళ్లు లొల్లి లొల్లి జేసింద్రు. గిప్పుడు అల్లా సర్కారు కొయ్యొద్దని రూలుబెట్టింద్రట. మొన్నేస్కపోయిన గొడ్లని మల్లాపను గొట్టుకొచ్చిన. ఇంటి గొట్కబోయిన ఆవుగూడ అత్తలెక్కనే కొనూపిరితోటున్నదె మామ."

గబగబ జెప్పి ఎవ్వల పసులు ఆల్లిండ్లకు తోల్తానికి బొయ్యిండు మస్తాన్.

గంగావు మల్లింటికొచ్చిందనగానె హుషారనిపిచ్చింది. మంకయ్య జల్ది జల్ది అడుగులేసిండు. గుడిసున్న మలుపు దిరిగిందో లేదో కుమ్మరి హస్తాలు ఎదురుంగురికొచ్చి

"మంకన్నా గంగావు ఇంగ మనకు లేదే" అన్నడు. తువ్వాల్ల ముల్లెగట్టిన మన్ను కండ్లకద్దుకున్నడు. ఇప్పి నెత్తిల బోస్కున్నడు. జల్ది జల్ది ఇంటి కొచ్చిండు.


ఎదురుంగ సాయిమల్లవ్వను గుడిసె ముందట గడ్డేసింద్రు. కొట్టంల గంగావు సుట్టు. ఈగెలువాల్తానై. అటుతకెల్లి సాయిమల్లవ్వ ఇటుకెల్లి చచ్చిన గంగావు. ఎటుకెల్లి బోవాలో తెల్వక అట్లనే నిలబడ్డడు మంకయ్య.

"ఈళ్లింట్ల పీనిగెల్లు... అమ్మిన గోవుపాణం కంపిన్లనే పోనియ్యక ఇంటికి బంపి కండ్ల ముంగ జంపింద్రు పాపాత్ములు."

"ఆళ్ల బొందల మీన గడ్డి మొల్వ... బత్కెతందుకు నోటికందియ్యరుగని... సంపుతాంద్రని కంపినోని మీదికిబోయి...

## కరీన ఆగ్రహం

ఇటీవల ఏదో స్టేజీ షోలో కరీనాకపూర్, బిపాశాబసు ఇద్దరూ కలిసి చేయవలసివచ్చినప్పుడు. చివరి క్షణంలో ఎందుకో కరీనను వద్దన్నారట. దాని వెనుక బిపాశ హస్తముందని అనుమానించిన కరీన విరుచుకుపడిందట. "బిపాశకు ఇచ్చే పారితోషికానికి రెట్టింపు నాకిస్తారు. అట్లాంటప్పుడు ఆమెవరు నన్ను షోలోంచి తొలగించేందుకు? బాబీదేవల్, బిపాశాబసు కలిసి ఏదో ప్లాన్ చేసినట్టున్నారు. నాకేమీ పరవాలేదు. ఆగస్టులో నేను వివేక్ ఒబెరాయ్‌తో స్టేజీ షోలు చేయబోతున్నాను" అందిట. దానికి బిపాశ తను చెప్పినంత మాత్రాన కరీనను తీసేయటం జరగదనీ, ఎందుకనో కరీన అపార్థం చేసుకున్నదనీ చెప్పేసి ఊరుకుందిట. మరీ గొడవెందుకో?



గొయ్యకుంట రూలో రోలో ఎగబడిపెట్టి... ఆళ్లు గూడ కత్తులు కటార్లు లేకుంటనే పసుల... మన్సుల జీవిదీత్తాంద్రు."

"గోవధ జెయ్యొద్దంటోడు. గోవునేం బాగుజేత్తాండు. మన్సులనేం బాగుజేత్తాండు."

"కరువొచ్చి ఆకలి సావులు జత్తానవుడు ఇంత కలో గంజో పోసి... గడ్డో గరుకో ఏసి బతికియాలెగని... కొట్టంల పసురం కొట్టంల్నే... గుడిసెల మనిషి గుడిసెల్నె సత్తట్టు జేత్తె ఇదేం గౌరుమెంటు... ఇదేం ఏలుబడి."

గంగావు సావుమీద మంకయ్యను జూస్కుంటి తలో మాటంటాంద్రు ఆడున్నోళ్లు.

గాలికి నెత్తుల్నుంచి మట్టి కిందికి రాల్తాంది. వట్టె జర్సుక పోయినట్టు నిలబడ్డ మంకయ్యను సమురైపోయి మలుగెటుట్టున్న సాయి మల్లవ్వ జూసింది.

ఇగ మూగతనం మొయ్యలేక వొక్కసారి "వావ్వో" అని ఆకాశం సిల్లిబడ్డట్టు ఏడ్సుకుంట కదిలిండు మంకయ్య. కండ్లళ్లనుంచి నీళ్లు దున్కు తాంటె... ఎక్కువైన ఎక్కిళ్లతోటి కండ్లు మెల్లెమెల్లెంగ మూతలు బడ్తున్న సాయిమల్లవ్వవైపు, ఎదురుంగ నిల్సున్న మంది కండ్లల్ల నీళ్లొత్తుకుంటు ఎన్కకు జరుగుతాంద్రు. ■